క్లుప్తంగా

కలెక్టర్‌కు శుభాకాంక్షలు



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న కొత్వాల

సూపర్‌బజార్(కొత్తగూడెం): కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను గురువారం పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీఎన్‌జీఓ, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం, ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, యూటీఎఫ్ సంఘాల నాయకులు పూలమొక్కలు, పూలబొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

ఎస్పీకి..

కొత్తగూడెంటౌన్: నూతన సంవత్సరంను సందర్భంగా గురువారం ఎస్పీ రోహిత్‌రాజును సింగరేణి ఉద్యోగుల సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరావు, కలవల చంద్రశేఖర్, సుమన్ వంగపండ్ల తదితరులు ఉన్నారు.

నేడు మంత్రి, ఎమ్మెల్యే పర్యటన

పాల్వంచరూరల్: పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కోసం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేడు శుక్రవారం మండలంలో పర్యటించనున్నారు. రెడ్డిగూడెం గ్రామంలో హైలెవల్ బ్రిడ్జి, పాండురంగాపురం వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీడీఓ కార్యాలయం సందర్శన

ఇల్లెందురూరల్: మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ బొగ్గుల నాగలక్ష్మి గురువారం సందర్శించారు. ఎంపీడీఓ ధన్‌సింగ్, సిబ్బంది ఆమెను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆర్‌ఐ-1 బదిలీ

ఇల్లెందురూరల్: తహసీల్‌లో ఆర్‌ఐ-1 చీమల ఆదినారాయణ జూలూరుపాడు మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన రిలీవ్ అయ్యారు. కానీ ఈ పోస్టుకు ప్రస్తుతానికి ఎవరినీ నియమించకపోవడం గమనార్హం. నాలుగు నెలలకే ఆర్‌ఐ-1 బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది.

జూలూరుపాడు: జూలూరుపాడు ఆర్‌ఐగా చీమల ఆదినారాయణ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఆర్‌ఐ తిరుపతిరావు పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

విధుల్లో చేరిన ఎంపీడీఓ

పాల్వంచరూరల్: విదేశీ పర్యటన ముగించుకుని 37రోజుల తర్వాత ఎంపీడీఓ విజయ భాస్కర్‌రెడ్డిని గురువారం విధుల్లో చేరారు. గతేడాది నవంబర్ 24న వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవు మీద అమెరికా వెళ్లగా ఎంపీఓ బి.నారాయణ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు.

రీయింబర్స్‌మెంట్ అందజేత

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకే ఓసీలో హెడ్ ఓవర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విజయగిరి శ్రీనివాస్ కుమారుడు విజయగిరి సంతోష్ ముంబైలో కెమికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. అతని 8వ సెమిస్టర్‌కు రూ.లక్ష చెక్కును జీఎం కార్యాలయంలో జీఎం శాలేంరాజు గురువారం శ్రీనివాస్‌కు అందజేశారు. జీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ కార్మికుల పిల్లల ఉన్నత విద్య కోసం ఫీజు అందజేస్తుందన్నారు.

నిలిచిన బస్సు సర్వీస్

పాల్వంచ: పాల్వంచ - అశ్వారావుపేటకు బస్సు సర్వీస్ మూడు రోజులుగా నిలిచిపోయింది. ప్రతీరోజు సాయంత్రం 6.30గంటలకు బయలుదేరే చివరి బస్సు కోసం అనేక మంది ప్రయాణికులు వేచి చూస్తుంటారు. అనేక గిరిజన గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు ఈ బస్సు సర్వీసే ఆధారం. ఈ రూట్‌లో రాత్రివేళ ఆటోలు, ఇతర వాహనాలు ఉండవు. బస్సును సర్వీసింగ్‌కి పంపించినట్లు అధికారులు చెబుతుండగా.. ప్రత్యామ్నాయంగా మరో బస్సు ఏర్పాటు చేయకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్‌ను వివరణ కోరగా.. మరో సర్వీస్ బస్సును ఏర్పాటు చేస్తామన్నారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా..

పాల్వంచ: గురువారం మొర్రేడు వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా.. అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ నవభారత్ సిల్ క్యాంపస్ సమీపంలో జాతీయ రహదారిపై బోల్తా పడింది. వెంటనే ట్రాక్టర్ యజమాని ఇసుకను అన్‌లోడ్ చేసి ట్రక్కు తీసుకెళ్లాడు. కాగా, పోలీసులకు సమాచారం అందడంతో ఘటన స్థలానికి వెళ్లే సరికి వాహనం వెళ్లిపోయింది.

60 ఫీట్ల రోడ్డు 20కి కుదింపు..

- నేడు శంకుస్థాపన
- రూ.2 కోట్లతో నిర్మాణ పనులు
- ఇబ్బందుల్లో ప్రజలు, వాహనదారులు



రోడ్డు నిర్మాణం చేపట్టనున్న రైల్వేస్టేషన్ పక్క వీధి

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ పంచాయతీ వరకు తారు రోడ్డు నిర్మాణం పనులకు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఒక కిలోమీటరు తారు రోడ్డు నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ నిధులు రూ.2 కోట్లు కేటాయించారు. పాత రోడ్డు 20 అడుగులు కాగా, కొత్త రోడ్డు 60 అడుగులు నిర్మించాల్సి ఉంది. కానీ ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ రాజకీయ నాయకుల జోక్యం 20 అడుగుల రోడ్డు మాత్రమే నిర్మించనున్నట్లు సమాచారం. భవిష్యత్‌లోనూ ఈ రోడ్డు 60 అడుగుల వెడల్పు అయ్యే పరిస్థితులు లేవు. కొత్తగూడెంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నుంచి ఎదురుగడ్డ వరకు 60 అడుగుల రోడ్డు విస్తీర్ణం అయితే, ట్రాఫిక్‌కు అంతరాయం ఉండేది కాదు. దీనికి తోడు ఎదరుగడ్డ పంచాయతీ నుంచి కారుకొండ మూలమలుపు వరకు ఈ రోడ్డు నిర్మాణం జరిగితే వాహనాల రాకపోకలకు ఎంటువంటి ఇబ్బందులు ఉండవు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం ఏకమై 60 అడుగుల రోడ్డు కాస్తా.. 20 అడుగులకు కుదించారు. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి రైల్వే బాడర్ వరకు రైల్వే స్థలం రోడ్డు నిర్మాణానికి ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే ఏడాదిగా ప్రయత్నిస్తున్నారు. కానీ రోడ్డుకు స్థలం ఇచ్చినందుకు గాను రైల్వే సంస్థకు రూ.15 కోట్లు ఇవ్వాలని రైల్వే అధికారులు చెప్పినట్లు తెలిసింది. ఇంత డబ్బు చెల్లించే స్తోమత కొత్తగూడెం మున్సిపాలిటీకి లేకపోవడంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో 60 అడుగుల తారు రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉండగా.. 20 అడుగులకు కుదించారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఈ రోడ్డు వెడల్పుకు మరింత కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు...

కొత్తగూడెం పట్టణం నుంచి గొల్లగూడెం, ఎదురుగడ్డ, హేమచంద్రాపురం, కారుకొండ, నుంచి బొమ్మనపల్లి రోడ్డు వరకు వెళ్లాలంటే, కొత్తగూడెం రైల్వేస్టేషన్ పక్కన ఉన్న తారు రోడ్డు మీదుగా వెళ్లాలి. ఈ రోడ్డుపై నిత్యం ట్రాఫిక్ ఉంటుంది. ఈ రోడ్డు నుంచే కొత్తగూడెం పెద్ద బజార్, చిన్నబాజర్, చేపల మార్కెట్‌కు రాకపోకలు జరుగుతాయి. దీంతో ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. తరచు గంటలకు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతూ ఉంటుంది. దీనికి తోడు ప్రతీరోజు ఉదయం, సాయంత్రం సమయాలలో పాఠశాల బస్సులు వస్తే చాలు.. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోతాయి. అదేవిధంగా కొత్తగూడెం రైల్వేస్టేషన్‌కు ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చినప్పుడూ అంతే.. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోతాయి. ఇది నిత్యకృత్యం అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ సమస్య కొత్తగూడెం ప్రజలను వెంటాడుతోంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు.



శిలాఫలకం

ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నాం..



రైల్వేస్టేషన్ నుంచి గొల్లగూడెం, ఎదురుగడ్డ, కారుకొండ రామవరం వెళ్లే రోడ్డులో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రతీరోజు ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోడ్డు వెడల్పు చేస్తే ఇబ్బంది ఉండదు. స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనలు ఈ రోడ్డు దాటాల్సి వస్తే అరగంట సమయం పడుతోంది. ఎన్నో ఏళ్లగా ఈ సమస్య ఉంది. – సతీష్, ఎదురుగడ్డ

రోడ్డును విస్తరించాలి..



20 అడుగుల రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం అయినా ఇబ్బందులు తప్పవు. రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న గొల్లగూడెం రోడ్డులో వాహనాలు రాకపోకలకు నిత్యం ఇబ్బందులు పడాల్సిందే. 60 అడుగుల రోడ్డు వస్తుందని ఆశపడ్డాం. ఈలోపు 20 అడుగులకు శంకుస్థాపన చేస్తున్నారు. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని రోడ్డును వెడల్పు చేయాలి. – వీరన్న, గొల్లగూడెం

జీసీసీ హమాలీ కార్మికుల సమ్మె



సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

పాల్వంచరూరల్: ఎగుమతి, దిగుమతుల రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) సివిల్ సప్లై గోదాము హమాలీ కార్మికులు గురువారం పనులను బహిష్కరించి సమ్మెకు దిగారు. దీంతో రేషన్ దుకాణాలకు జీసీసీ గోదాముల ద్వారా సరఫరా చేయాల్సిన బియ్యం రవాణా నిలిచిపోయింది. స్థానిక లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న 20మంది హమాలీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఈ సమ్మె శిబిరాన్ని సివిల్ సప్లై హమాలీ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుస్స మొగిలి ప్రారంభించి మాట్లాడారు. నాలుగు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం తరుపున జీసీసీ ఉన్నతాధికారులు రేట్ల పెంపు, బోనస్, దుస్తుల కుట్టు చార్జీల పెంపు అంశాలపై జేఏసీ నాయకుల సమక్షంలో జరిగిన అగ్రిమెంట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మెరుగు బాబూరావు, కాకర్ల శ్రీను, గద్దం మధు, ఉప్పనూతల నాగరాజు, భిక్షపతి పాల్గొన్నారు.

మనం మారితేనే.. సమాజం మారుతుంది

కొత్తగూడెంఅర్బన్: మనలో మార్పు వచ్చినప్పుడే మన కుటుంబంలో మార్పు వస్తుందని, తద్వారా సమాజం మారుతుందని ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, 'స్టెప్'నిర్వాహకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. గురువారం ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ - టీచర్స్ - ఎడ్యుకేటర్స్ - పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో గెట్ టుగెదర్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్టెప్ రెండు రాష్ట్రాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కృష్ణయ్య, సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వరరావు, గోనె శ్రీకాంత్, చంద్రమౌళి, యోగా గురువులు మల్లేష్, ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, సుగుణరావు, వరప్రసాద్, మొక్కల వెంకటయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సూర్యం

సింగరేణి(కొత్తగూడెం): సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి కే.సూర్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు సంవత్సరం దాటినా అమలు చేయకపోవటం సిగ్గుచేటన్నారు. 24 రోజులుగా సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ కార్మికులు విద్యాశాఖలో విలీనం చేయాలని, పే స్కేల్స్ అమలు చేయాలని ఇన్సూరెన్స్ తదితర సమస్యల సాధన కోసం సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ స్పందించకుండా పిల్లల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ యాకూబ్‌షావలీ, జి.రామయ్య, మధుసూదన్‌రెడ్డి, పెద్దబోయిన సతీష్, గోనెల రమేష్, గోపాలరావు, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, శాంతయ్య, సుందర్, మల్సూర్, చంద్రశేఖర్, రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



కొత్తగూడెంఅర్బన్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని, పీఆర్‌టీయూ నాయకులు

ఇల్లెందు: టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఎంఈఓ టీవీఎస్‌ఆర్ స్వామి గురువారం ఇల్లెందు ఎంఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం, జయరాజు, ఏ.రాంబాబు, కె.వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, కృష్ణవేణి, రామచంద్రయ్య, రమేష్, శ్రీను, కిరణ్, బావుసింగ్, కృష్ణ, రాఘవులు, లింగానాయక్, రాజా, వీరూ నాయక్, జగదీష్, నాగభూషణం, వరలక్ష్మి, ఉమా, కిరణ్, శ్యాంప్రసాద్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

2025 క్యాలెండర్లను గురువారం ఇల్లెందులోని జేకే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి.రమేష్, అనియేమేల్యా, విజయ నిర్మల, నాగేశ్వరారావు, శ్రీనివాసరావు, జే.శ్రీను, లింగ్యా, బన్సీలాల్, ఆశ, సీతామహాలక్ష్మి, ధనలక్ష్మి, నరసమ్మ, విష్ణుప్రియ, పద్మ, మహేష్, రాజుగౌడ్, వెంకటేశ్వర్లు, శంకర్, హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

పాల్వంచ: బొల్లేరుగూడెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం యూటీఎఫ్ నాయకులు టి.వెంకన్న, ఎం.శ్రీనివాసరావు, ఎ.నరసింహారావు ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐఎఫ్ నాయకులు రామ్‌చరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

జీజేఎల్ఏ ఆధ్వర్యంలో...

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం క్యాలెండర్లను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. జీజేఎల్ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖుర్షిద్, సెక్రెటరీ ఎస్.నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు, నరసింహారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని పీఆర్‌టీయూ యూనియన్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర క్యాలెండర్లను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు జహంగి షరీఫ్, నరసయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బజ్జూరి వెంకటేశ్వర్లు, సంగమేశ్వరరావు, ధనికొండ శ్రీనివాస్, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

సుజాతనగర్: సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రారంభిస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

కథ, కవితల కార్యశాల

కొత్తగూడెంటౌన్: తెలుగుబాషపై అందరికీ అవగాహన ఉండాలని, తెలుగు బాష ప్రాధాన్యతను మరింత పెంపొందించాలనే ఆశయంతో విద్యార్థులకు రచనల పట్ల ఆసక్తిని కలిగించేందుకు కథా, కవితా కార్యశాల ఉపయోగపడుతుంది. ఈ మేరకు కొత్తగూడెం క్లబ్‌లో శుక్ర, శనివారం కథా, కవితా కార్యశాల కార్యక్రమాలను బాలోత్సవ్ చిల్డ్రన్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సభ్యులు శిరంశెట్టి కాంతారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ కార్యశాలలకు హాజరై తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు.

పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

కొత్తగూడెంఅర్బన్: సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని, అందుకు మండల విద్యాశాఖ అధికారులకు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని పేర్కొన్నారు.

కేఎస్‌పీ క్యాంప్ కాలనీ ప్రవేశద్వారం ప్రారంభం

పాల్వంచ: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న కేటీపీఎస్ 5,6 దశల కేఎస్‌పీ క్యాంప్ కాలనీకి తూర్పున నూతనంగా నిర్మించిన ప్రవేశద్వారాన్ని గురువారం సీఈ ఎం.ప్రభాకర్‌రావు ప్రారంభించారు. సీఈ మాట్లాడుతూ.. ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా గతంలో ఉన్న ఉత్తరం వైపున ఉన్న ద్వారాన్ని మూసివేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఈలు వి.వెంకటేశ్వర్లు, టి.సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, బి.మోక్షవీర్, డీవైసీసీఏ పి.రామారావు, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధాకృష్ణ, ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈఈ ముత్తయ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

శంకరమ్మకు సన్మానం

సింగరేణి(కొత్తగూడెం): చుంచుపల్లి మండలం ధన్‌బాద్‌లో గ్రామస్తులు సేవారత్న అవార్డు గ్రహీత బడిగల శంకరమ్మను గురువారం ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ.. గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి రివర్ బే రిసార్ట్‌లో నర్సింగ్ ఆఫీసరైన శంకరమ్మకు అవార్డు అందజేసి, సన్మానించటం అభినందనీయమన్నారు. శంకరమ్మ భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ, సునీల్, కీర్తికుమార్, బైపల్లి సూరి, నగేష్, పెనగడప నాగరాజు, యోహాన్ పాల్గొన్నారు.

సొంతింటి పథకం అమలు చేయండి..



మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని గురువారం సీఐటీయూ నాయకులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కారించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు త్వరలో గుర్తింపు, ప్రాతినిధ్య, ఇతర కార్మిక సంఘాలు, సింగరేణి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్, తుమ్మల రాజిరెడ్డి, విజయగిరి శ్రీనివాస్, వివిధ ఏరియాల నాయకులు పాల్గొన్నారు.

సాగు జలం.. ప్రధాన లక్ష్యం



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సబ్ డివిజన్ ఇరిగేషన్ అధికారులు

ఇల్లెందు: మనుషులు, జంతువులు, పక్షులు జీవించాలంటే నీరు అత్యంత ప్రాముఖ్యం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం ఇల్లెందులోని జేకే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ.. నియోజకరవర్గంలో సాగు నీటికి అవకాశం ఉన్న అన్ని చెరువులు, కుంటలు చెక్ డ్యాంలకు మరమ్మతులు చేపట్టేలా, నూతన నిర్మాణాలు చేసేలా అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పంటలు పండితే ప్రజలు సంతోషంగా ఉంటారని, అందుకు చెరువులు కుంటలు మరమ్మతులతో పాటు పూడిక తీసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాగు నీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇక పట్టణంలో పలు ప్రధాన భవనాలు నిర్మాణం చేయాల్సి ఉందని, ఇందుకు స్థల సేకరణ జరుగుతోందన్నారు. ప్రభుత్వ 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి టెండర్ పూర్తయిందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, తహసీల్దార్ కె.రవికుమార్, ఇరిగేషన్ డీఈ భాగ్యారావు రాథోడ్, రాము, సాంబమూర్తి, గందె సదానందం, బోళ్ల సూర్యం తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి..



ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పాల్వంచరూరల్: తాగునీటి సమస్యను పరిష్కరించాలని గిరిజనులు ఖాళీ బిందెలతో గురువారం నిరసన వ్యక్తం చేసి ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పాండురంగాపురం తండాలో తాగునీటి సరఫరా జరిగే బోరు మోటార్ 20రోజుల క్రితం మరమ్మతులకు గురైంది. దీనికి మరమ్మతులు చేయించాలని స్థానికులు కార్యదర్శి కోరగా.. మోటార్‌ను మరమ్మతులు చేయించడానికి తీసుకెళ్లగా సుమారు రూ.50వేల ఖర్చువుతుందని తెలియడంతో దానిని మూలన పడేశారు. ఈ సమస్యను స్పెషలాఫీసర్, ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. మరోవైపు మిషన్ భగీరథ నీరు కూడా వారంరోజులుగా రాకపోవడంతో గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. దీంతో స్థానికులు తాగునీటి సమస్య పరిష్కరించాలని, వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, డ్రెయినేజీలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల శ్రీను, ఇట్టబోయిన రాము, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భద్రు నాయక్, చల్ల లింగయ్య పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తాయి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ

ఇల్లెందురూరల్: క్రీడలు యువతలో ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తాయని పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ, బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చీమల వెంకటేశ్వర్లు అన్నారు. బొజ్జాయిగూడెం గ్రామంలో యంగ్‌తరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఐదు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలను గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడగా వాలీబాల్‌ను ఏజెన్సీ ప్రాంత యువత ఆదరించడం హర్షణీయం అన్నారు. యువత, గ్రామపెద్దల సహకారంతో యంగ్‌తరంగ్ యూత్ ప్రతినిధులు నూతన సంవత్సరం సందర్భంగా 20వ సారి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో ఇదే ఐక్యతతో పోటీలు కొనసాగేలా సహకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కొర్స కోటయ్య, కుంజ శ్రీను, మాధవరావు, భరత్, బాబూరావు, మోకాళ్ల మునికుమార్, పొదెం ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'సీతారామ' డిజైన్ మార్చొద్దు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

జూలూరుపాడు: పాత డిజైన్ ప్రకారమే సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ మార్చడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పాత డిజైన్ ప్రకారం ఇల్లెందు, కొత్తగూడెం, పినపాక మండలాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, రీడిజైన్‌తో గోదావరి జలాలు జిల్లా రైతాంగానికి అందకుండా చేసిన మంత్రులు.. జిల్లా ప్రజలు, రైతులకు సమాధానం చెప్పాలన్నారు. పాత డిజైన్ ప్రకారంతో నిర్మిస్తే జూలూరుపాడు మండలం సస్యశ్యామలం అవుతుందన్నారు. గోదావరి జలాల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోడు భూములకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గిరిజనేతర రైతుల సాగులో ఉన్న పోడు భూములకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మాత్రమే మంజూరు చేస్తే మిగతావారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, కొండపల్లి శ్రీధర్, యాసా నరేష్, గార్లపాటి వెంకటి, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, బానోత్ ఇస్రా, వల్లమల్ల చందర్‌రావు, పద్మ, రాధాకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర శ్రామికుడు ఏబీ బర్దన్



పాల్వంచ: బర్దన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం తుదిశ్వాస వరకు ఏబీ బర్దన్ పోరాడారని కొత్తగూడం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీపీఐ, ఏఐటీయూసీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బర్దన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మొదట బర్దన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 16 ఏళ్ల వయస్సులోనే సీపీఐలో సభ్యుడిగా చేరి అనేక ప్రజాఉద్యమాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. ప్రస్తుతం ఉన్న అటవీహక్కు చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం ఆయన కృషి ఫలితమేనని తెలిపారు. శ్రమ జీవుల విముక్తి కోసం నిరంతరం పోరాడిన మహానేతని కీర్తించారు. ఆయన జీవిత విశేషాలను, పోరాట చరిత్రను వివరించారు. ఎస్కే సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: శ్రామిక ప్రజల విముక్తి కోసం నిరంతరం శ్రమించిన మహానేత ఏబీ బర్దన్ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. గురువారం స్థానిక సీఆర్ భవన్‌లో బర్దన్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడారు. కార్యక్రమంలో అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వి.పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావ్, మన్నె వెంకన్న, ఎస్ఏ.రెహమాన్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.